కొత్త గనులతో సింగరేణికి
నూతన జవసత్వాలు



3లో..

www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

వెల్లివిరిసిన దేశభక్తి -పొలాల్లో
జాతీయజెండా ను ఆవిష్కరించిన కూలీలు



3వ పేజీల్లో

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 194, ఆదివారం 16-8-2026 ఎడిటర్ : చెంగపాంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

## తెలంగాణను విధ్వంసం నుంచి

# వికాసం వైపు నడిపిస్తున్నాం

## సీఎం రేవంత్

**గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య**

**దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన**

**తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి**

**రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య**

**బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు**





**హైదరాబాద్, ఆగస్టు 15 :**

గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. 32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి ..మిగతా 2లో





## పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు

# ఇవ్వని బిఆర్ఎస్

**రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక**

**పేదరికం నిర్మూలించే బలమైన అడుగు**

**రేషన్ కార్డులతో పాటు..సన్న బియ్యం ఘనత మాదే**

**సంక్షేమ కార్యక్రమాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం**

**కెసిఆర్ వస్తే ఎవరేం చేశారో చర్చిస్తాం**

**బిజెపి, బిఆర్ఎస్ నాణెళానికి బొమ్మా బొరుసు లాంటివి**

**సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సిఎం రేవంత్**

**సంగారెడ్డి, ఆగస్టు 15 :**

స్మార్ట్ రేషన్ కార్డు అనేది కేవలం ఒక ప్లాస్టిక్ కార్డు లేదా ఉచితంగా బియ్యం పొందే సాధనం మాత్రమే కాదని, పేదరికాన్ని నిర్మూలించే దిశగా వేసిన బలమైన అడుగని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ నాడు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు. గతంలో ఇందిరాగాంధీని మెదక్ ఎంపీగా గెలిపించడం వల్లే ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. సంగారెడ్డి వేదికగా జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని లబ్దిదారులకు ..మిగతా 2లో

## ప్రజల అవసరాలు గుర్తించి

# సంక్షేమ పాలన

**అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి**

**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటీ సిఎం భట్టి**



**ఖమ్మం,ఆగస్ట్ 15 :**

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ ..మిగతా 2లో

## సాయుధ నక్సల్స్ కనుమరుగైనా..

# దిమాగీ నక్సల్స్ మిగిలి ఉన్నారు



**భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం.. అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం**

**సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం.. యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు**

**జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి.. దానితోనే దేశ అభివృద్ధి ప్రణాళికలు రచించగలం**

**ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు.. ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే**

**న్యూఢిల్లీ, ఆగస్టు 15 :**

భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా ..మిగతా 2లో

## 89 లక్షల కార్డులను

# 2.80 కోట్లకు చేర్చాం

**దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు**

**బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు**

**సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**సంగారెడ్డి,ఆగస్ట్ 15 :**

తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ ..మిగతా 2లో

## సంగారెడ్డి సభలో

# రేవంత్ అబద్ధాల ప్రచారం

**కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్న పెద్దమనిషి**

**మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు**

**సిద్దిపేట,ఆగస్ట్15 :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. సంగారెడ్డిలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. దేశంలో స్వాతంత్య దినోత్సవం రోజునా చిల్లర మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి మరొకరు ఉండరని విమర్శించారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం 4:20 గంటలకు ప్రసంగం ప్రారంభించి 420 మాటలు మాట్లాడారని మండిపడ్డారు. ఆయన తన ప్రసంగంలో ఉమ్మడి మెదక్ జిల్లా గురించి ..మిగతా 2లో





## నేడు తెరుచుకోనున్న

# శబరిమల ఆలయం

**తిరువనంతపురం,ఆగస్ట్ 15 :**

కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ) , కేఎస్ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్

**మొదటి పేజీ తరువాయి...**
కార్డులను అందజేశారు. నాయకుడు జగ్గారెడ్డి పర్యవేక్షణలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేలాదిమంది మహిళల సమక్షంలో ఈ సభ నిర్వహించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకునే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒకే నాణెలినికి బొమ్మ, బొరుసు లాంటివని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఏనాడైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ఆ పార్టీలు ఆలోచించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో దాదాపు 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన బియ్యం దొడ్డుగా ఉండి, మనుషులు తినలేక బర్లకు దాణాగా వేసే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తాము ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేద కుటుంబానికి కడుపు నింపుతోందని వివరించారు. తెలంగాణలో 1.06 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో వీటిని రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశంలో సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదలకు రూ.14,800 కోట్లతో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాకే ఇవ్వడం ప్రారంభించాం. రేషన్ విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ఎవరూ తినేవారు కాదు.. పైగా పక్కదారి పట్టేవి. పేదల ఆకలి తీర్చేదే ఈ స్మార్ట్ రేషన్ కార్డు. అసలు రేషన్ షాపులు తెచ్చిందే కాంగ్రెస్. పేదలకు కూడు, గూడు, గుడ్డ ఉండాలని ఇందిరమ్మ ఆలోచన చేశారు. వారికి సంక్షేమం అందించడం మా బాధ్యత. రేషన్ కార్డు అనేది పేదల ఆత్మగౌరవం. వారికి ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నాం. దీని వల్లే మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గాయన్నారు. ల్గ÷తులకు ఎవరేం చేశారో అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?. పదేళ్లలో మీరేం చేశారో.. రెండున్నరేళ్లలో మేమేం చేశామో చర్చిద్దాం అని సవాల్ చేశారు. అతి
తక్కువ అప్పుల్లో తెలంగాణ రైతులు ఉన్నారని కేంద్రం చెబుతోంది. కేంద్రం చెప్పేది బీజేపీ నేతలకు కనిపించడం లేదా అని అన్నారు. రైతులు పండించిన వడ్లకు రూ.90 వేల కోట్లు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు బతుకమ్మ చీరల్లోనూ కమిషన్లు నొక్కారు. గతంలో పాలపిట్ట చీరలు ఇచ్చాం.. ఈసారి చిలకపచ్చ చీరలు ఇస్తాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేశాం. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్ అంటూ డబ్బా కొట్టారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రాలేదు కానీ వారికి మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. మేము 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరేలేదు. కొత్తగా 2.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం. అర్హులైన చేనేత, గీత కార్మికులందరికీ పెన్షన్లు ఇస్తాం అని సిఎం అన్నారు. పదేళ్లపాటు మహిళలకు మంత్రి పదవి ఇవ్వని వారు నేడు మహిళల గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ ఇంట్లో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు. త్వరలోనే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. అగ్గిపెట్టె రావు, అఘోరా రావులు వస్తారు.. జాగ్రత్త. వీళ్లకు అగ్గిపెట్టెలు దొరకవు కానీ అమాయక యువతను మాత్రం బలిచేశారు. శవాలపై పెట్టుబడులు పెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. మాట ఇస్తే మట్టిలో కలిసే వరకు నిలబడి ఉంటామని రేవంత్ అన్నారు.. ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం. దుర్మార్గులు, దుష్టులు మాయమాటలతో వస్తారు. యువత అప్రమత్తంగా ఉండాలి. మాయమాటలను నమ్మొద్దు. బీఆర్ఎస్ వాళ్లు చేసిన అప్పులకు రూ.75 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

**మొదటి పేజీ తరువాయి...**
రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ÷ూష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్దిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. దిమాగీ నక్సల్స్ మిగిలి ఉన్నారు

**మొదటి పేజీ తరువాయి...**
పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. 'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు. మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు. క్రెడిట్ వారే తీసుకున్నా ఫర్వాలేదని, కానీ బిల్లు పాసయి మహిళలకు గౌరవం దక్కాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారడి జీవించలేమని, స్వయం సమృద్ధి సాధించాలన్నారు. టెక్ ప్రపంచంలో చిప్‌ల విలువను భారతదేశం అర్థం చేసుకుంటోందని, అందుకే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతిభారతీయుడు స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ హయాంలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో పయనిస్తోన్న 140 కోట్ల మంది భారతీయులను ఆపడం అసాధ్యం అని పేర్కొన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన విపత్తుల గురించి ప్రస్తావించారు. బాధిత కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని సంఘీభావం తెలిపారు. దేశంలో 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తున్నాం. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం. వంద గిగావాట్ల అణు ఇంధనం సాధించడం మనలక్ష్యం అన్నారు. ఇటవలే హైడ్రోజన్ రైలును విజయంతంగా నడిపించాం. 90 ఏళ్లలో 30 శాతం మాత్రమే రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. 10 ఏళ్లలో 70 శాతం రైళ్ల ఎలక్టిఫ్రికేషన్ పూర్తి చేశాం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించామని అన్నారు. 50 లక్షల ఇళ్లకు సౌరశక్తి విద్యుత్ అందిస్తున్నాం. దేశంలో ఐదు న్యూక్లియర్ రియాక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మోదీ తెలిపారు. అయితే స్వాతంత్ర్య వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

# సంగారెడ్డి సభలో రేవంత్ అబద్దాల ప్రచారం

**మొదటి పేజీ తరువాయి...**
ఒక్క మాటా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. రేవంత్ చేతకానితనం వల్లే సింగూరు ఖాళీ అయిందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లాకు మంచినీళ్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి బాగుపడాలని గత ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మూలన పడేసిందని నిప్పులు చెరిగారు. జహీరాబాద్‌లో బసవేశ్వర విగ్రహం ప్రారంభించి ఏడాది అయిందని, ఆ రోజు ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలయ్యాయా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లాలో ఈ మూడేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశారా? అని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఇచ్చారని అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ నేడు సంగారెడ్డిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని చెబుతున్నారని ఆగ్రహించారు. నిస్సిగ్గుగా అబద్దాలు మాట్లాడే రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే రేవంత్ నియామక పత్రాలు ఇచ్చారని ఎద్దేవా



చేశారు. ఎంపీ రాహుల్ గాంధీని పిలిచి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, మాట తప్పినందుకు నిరుద్యోగులకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. గన్‌మెన్లు లేకుండా అశోక్ నగర్‌కు వస్తావా? అంటూ ఈ సందర్భంగా మాజీ మంత్రి సవాల్ విసిరారు. మరోవైపు, రెండేళ్ల ఫీజురీయింబర్స్‌మెంట్ ఎప్పుడూ ఇస్తారో చెప్పాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని ఆ కాలేజీలు, విద్యార్థుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు. అలాగే, రైతుల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. కేసీఆర్ హయాంలో వరుసగా మూడేళ్లలో రూ.14,656 కోట్లు, రూ.14,721 కోట్లు, రూ.14,721 కోట్లు చొప్పున రైతు బంధు ఇచ్చారని పేర్కొన్నారు. 2024-25లో రేవంత్ ఇచ్చింది రూ.5,057 కోట్లేనని మండిపడ్డారు. 2025-26లో రూ.11 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన దానికంటే రూ.15 వేల కోట్లు రేవంత్ తక్కువ ఇచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సొంత ఊరికి వెళ్లి రుణమాఫీ అయ్యిందో, లేదో అక్కడి రైతులను అడగాలన్నారు. ఆ రైతులు రుణమాఫీ అయ్యిందని చెబితే తాను రాజీనామా చేస్తానని, అవ్వలేదని చెబితే రేవంత్ రెడ్డి రాజీమానా చేస్తారా? అని సవాల్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం నూతన అధ్యక్షులు జి యాదగిరి

## హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం 9వ వార్షికోత్సవం

**బుద్వేల్, ఆగస్టు 15:**
బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లోని హెల్పింగ్ హ్యాండ్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ 9వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం రాత్రి సంఘం అధ్యక్షులు బి బాలక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి పి వినోద్ కుమార్, కోశాధికారి ఎస్ వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2018 ఆగస్టు 15న 11 మ ంది సభ్యులతో ప్రారంభమైన హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం నేడు 35 మంది సభ్యులతో రూ. 21లక్షలను పొదుపు చేయడం జరిగిందని వివరించారు. ప్రతి నెల పొదుపు చేయడం, సభ్యులకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం తో పాటు సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్బంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంఘం పూర్వ అధ్యక్షులు ఎ భీమయ్య, ఎస్ రామ్మోహన్రావు, కమిటీ సభ్యులు ఠాకూర్ కిషన్ సింగ్, ఎస్ క్రిష్ణకుమారిలు పాల్గొన్నారు.

**నూతన కమిటీ :**
హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా జి యాదగిరి నియమితులైనారు. ప్రధాన కార్యదర్శి గా బి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గా విశాల్ వైద్య లను ఎంపిక చేశారు. వీరు రెండు సంవత్సరాల పాటు ఈ కమిటీకి నాయకత్వం వహిస్తారని తెలిపారు.



22ఎ నిషేధిత భూముల జాబితా పై పునర్ పరిశీలన చేస్తున్న రాజేంద్రనగర్ ఆర్ డీ ఓ శ్రీధర్, తహసిల్దార్ బొమ్మ రాములు

## 22ఎ జాబితాలో ఉన్న భూముల పునర్ పరిశీలన

**బుద్వేల్, ఆగస్టు 15 :**
22ఎ జాబితా లో ఉన్న భూముల విషయంలో ప్రజల నుంచి విన్నపాలు రావడంతో వాటిని పునర్ పరిశీలిస్తున్నారు. అందులో బాగంగా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో శని, ఆదివారాలలో ఆర్డీవో శ్రీధర్ నేతృత్వంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రామ లు తదితరులు 22ఎ జాబితా లో ఉన్న భూములను పరిశీలించారు. వాటిలో పొరపాట్లు జరిగాయా అనే కోణంలో పరిశీలన చేశారు. అనవసరంగా 22ఎ జాబితా లో ఏమైన భూములను చేర్చడం జరిగిందా.. అని పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 22ఎ జాబితా భూములను పరిశీలిస్తున్నట్లు ఆర్డీవో శ్రీధర్ తెలిపారు.

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**
అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## 89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం

**మొదటి పేజీ తరువాయి...**
కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర పక్రియ అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ౹ఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం. గతంలో రేషన్‌లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు. కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటున్నాం. మనిషికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వడం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి అర్హతలను పరిశీలించి కార్డులు ఇస్తాం అని ఉత్తమ్ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే ఆహార భద్రత, ప్రభుత్వం ఇచ్చే ఒక గుర్తింపు అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నామని, నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు.

## శ్రీ రాగా స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**కొత్తగూడెం అర్బన్ ,ఆగస్ట్ 15( భద్రాద్రిన్యూస్):** మెదరబస్తి 53వ డివిజన్‌లోని శ్రీ రాగా ప్లే ఠ హై స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్, డైరెక్టర్ కవిత జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కరస్పాండెంట్ తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,: రాంబాబు, మహాలక్ష్మి,స్వాతి,రేణుకా, నాగమణి,చరిత శ్రీ , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఆగస్టు 22న జిల్లా సబ్ జూనియర్స్ బాల్ బ్యాట్మెంటన్ టీమ్స్ ఎంపిక



బొంతు శ్రీనివాసరావు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 15(భద్రాద్రి న్యూస్):** బాల్ బ్యాట్మెంటన్ సబ్ జూనియర్స్ క్రీడాకారుల టీమ్స్ ఎంపిక ఈనెల 22 న ఉదయం 9:00 గంటలకు కల్లూరు **PM SHRI** గవర్నమెంట్ హై స్కూల్ లో పురుషులు,మహిళలు టీంలకు సెలక్షన్స్ ఉంటాయని బాల్ బ్యాట్మెంటన్ ఖమ్మం జిల్లా సెక్రెటరీ బొంతు శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ టీం లో ఎంపికలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెడ్ల సురేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ అమరేశ లింగయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఉన్నం నాగేశ్వరావు పాల్గొంటారని ఆయన తెలిపారు. క్రీడాకారులను ఎంపికలను కల్లూరు వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు సహకారంతో నిర్వహిస్తారని తెలిపారు. జనవరి 2, 2011 తర్వాత జన్మించిన వారు బాలురు మరియు బాలికలు క్రీడలకు అర్హులవుతారని తెలిపారు. . ఉమ్మడి జిల్లాలో క్రీడాకారులందరూ బాలురు మరియు బాలికలు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరుకావాలని కోరారు. ఎంపికైన జట్లను తెలంగాణ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 28 నుండి 30 వరకు హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్ వాణి విద్యానికేతన్ స్కూల్ నందు జరిగే సబ్ జూనియర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంటుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పంపిస్తామని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్లో వసతి, భోజన సదుపాయాలు తెలంగాణ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ కల్పిస్తారని పేర్కొన్నారు. మరి మరిన్ని వివరాలకై ఈ నెంబర్ను 98852 82930 సంప్రదించాలని కోరారు.

## వెల్లివిరిసిన దేశభక్తి -పొలాల్లో జాతీయజెండా ను ఆవిష్కరించిన కూలీలు



**చంద్రుగొండ భద్రాద్రి న్యూస్ ప్రతినిధి:** గ్రామాలలో దేశ భక్తి వెల్లివిరుస్తుంది అనడానికి నిదర్శనంగా కూలీలు వరి పొలంలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ భక్తిని చాటుకున్నారు. చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామం కు చెందిన కూలీలు ప్రతి రోజు వరి నాట్లు వేస్తూ ఉంటారు. దీనిలో భాగంగానే వరి నాట్లు వేయడానికి వెళ్లిన కూలీలు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వరి పొలంలో జాతీయ జెండాను ఏర్పాటు చేసుకుని జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలు ఆలపించి దేశభక్తిని ప్రదర్శించారు. దేశం అంటే కూలీలకు ఉన్న ప్రేమను చూసి పలువురు అభినందిస్తున్నారు..

## మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**గుండాల ఆగస్టు 15 భద్రాద్రి న్యూస్ :** మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల లో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి త్రివర్ణ పతాక జెండాలు రెపరెపలాడాయి. మండలంలోని కాచనపల్లి గ్రామపంచాయతీ లో సర్పంచ్ జరుపల కిషన్ జాతీయ జండా ఆవిష్కరించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉమాదేవి పాల్గొన్నారు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రోగ్రాం లో భాగంగా పంచాయితీలో వార్డుల వారీగా నెలకొని ఉన్న సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని అభివృద్ధి ప్రణాళికలో ఆ పనులను చేర్చుతామని తెలియజేశారు, గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించుటకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మహిళా సంఘాల వారు యువకులు వార్డు సభ్యులు పంచాయతీలోని ప్రజలందరూ గ్రామపంచాయతీకి సహకరించాలని పంచాయతీలో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలియజేస్తూ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలియజేస్తూ గ్రామపంచాయతీ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలోని స్పోర్ట్స్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవకార్యక్రమాలు ప్రారంభించారు స్వాతంత్ర దినోత్సని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాల విద్యార్థులు ప్రదర్శిశీవచారు స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా జరిగిన పాఠశాల క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ జరుపల కిషన్, గ్రామ పెద్దలు రంగన్న, యనగంటి చిరంజీవి, యనగంటి. గణేష్ బాబు పాఠశాల పిడి, ఉపాధ్యాయులు గుమ్మడి పాపారావు బహుమతులు అందించారు పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డెన్ హైమావతి తో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు పూనెం లక్ష్మి అ టికం సుజాత మరియుగ్రామ పెద్దలు పూణే శీ రంగన్న పర్షిక పుల్లయ్య,బోడ వెంకటరామ్ అటికం శేఖర్,చాట్ల సూర్యనారాయణ బొర్రా కళ్యాణి,యనగంటి చిరంజీవి, ఇస్లావత్ మోహన్, యనగంటి లాజర్ వాంకుడోత్ నవీన్, అధికం రమేష్, బోడ నరేష్ పూణేశీ సుధాకర్, పూనం లక్ష్మీనారాయణ, బొమ్మర వీరన్న ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది మందపురి సంపత్, రాపోలు కృష్ణ, తాళ్ల పెల్లి ముత్యం, ఎరుకల సురేష్ గ్రామ యువకులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 15 ( భద్రాద్రిన్యూస్ ):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి కొత్తగూడెం ఏరియాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ సీ.హెచ్. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రసంగించారు అనంతరం ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మరియు ఏఐటిరయూసి బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య శు భాకాంక్షలు తెలిపారు . అనంతరం రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ లో ఉదయం 10 గంటలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ సీ. హెచ్. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌అండ్‌పిసి / సాయుధ సిబ్బంది మరియు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన కవాతును ముఖ్య అతిథి శ్రీ సీ. హెచ్. వెంకటరమణ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం సీ. హెచ్. వెంకటరమణ మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారు కలలుగన్న బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం అనేది కేవలం హక్కులను అనుభవించడం మాత్రమే కాదని, దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించడమే నిజమైన దేశభక్తి అని జీఎం పేర్కొన్నారు. క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి, తద్వారా దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందని, సింగరేణి కార్మికుల కష్టపడి పనిచేసే తత్వం, అంకితభావం సంస్థ పురోగతికి ప్రధాన బలమని అన్నారు. సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఉద్యోగులు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని వివిధ గనుల్లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన సాయుధ సిబ్బందికి కామెండేషన్ సర్టిఫికెట్లు/ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. తదుపరి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. చివరగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగస్వాములైన సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, సాయుధ సిబ్బంది మరియు





విద్యార్థులకు మెమెంటోలు అందజేసి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. ఈ కార్యక్రమం లో జిఎం సిహెచ్ వెంకటరమణ గారితో పాటు ఎస్వో టు జీఎం గోవిందరావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటిఘయూసి బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఏరియా సేఫ్టీ అఫీసర్ అభిలాష్, డీజీఎం ఈ ఠఎం క్రిస్టోఫర్, డివైపిఎం హరీష్ , సీనియర్ పీఓ మురళి , ఐఎన్టియూసి ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఏఐటికయూసి ఫిట్ సెక్రెటరీ కే.సౌజన్య, ఇతర విభాగ ఆధికారులు, ఉద్యోగులు, మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# కొత్త గనులతో సింగరేణికి నూతన జవసత్వాలు

**- పోటీ మార్కెట్లో నిలబడడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి**
**- తెలంగాణ ఇంధన అవసరాలు తీర్చడానికి ప్రాధాన్యం**
**- వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి భవిష్యత్తుకు గట్టి పునాదులు**
**- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పురోగమిస్తున్న సింగరేణి**
**- 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సెంట్రల్ ఫంక్షన్ లో : సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సందేశం**





**కొత్తగూడెం సింగరేణి ,ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):** ప్రకాశం స్టేడియం (కొత్తగూడెం), ఆగస్టు 15 సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వ చొరవ, సహకారంతో రెండు కొత్త బ్లాకులు లభించాయని, రానున్న రోజుల్లో మరికొన్ని గనుల సాధనతో నూతన జవసత్వాలు సంతరించుకొని రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గును అందిస్తూ దేశ సేవకు పునరంకితం అవుతుందని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సెంట్రల్ ఫంక్షన్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత తన సందేశం ఇచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తాడిచర్ల -2 బ్లాకు కు మైనింగ్ లీజు లభించిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కృషితో దక్కిన ఈ బ్లాక్ వల్ల సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం లభించిందని, తద్వారా 40 సంవత్సరాల పాటు అక్కడ మైనింగ్ చేయడానికి అవకాశం కలిగిందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మణుగూరు ఏరియాకు ఉజ్వల భవిష్యత్‌ను అందించే పీకే ఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ వేలంలో దక్కించుకుందని వివరించారు. దీనివల్ల 120 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను తవ్వి తీసే గొప్ప అవకాశం కలిగిందని, ఇది మణుగూరు తో పాటు కొత్తగూడెం రీజియన్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి నిరంతరాయంగా సమీక్షలు నిర్వహిస్తూ సంస్థ ఉన్నతికి, విస్తరణకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్కకు సింగరేణి యాజమాన్యం తరపున ఆయన తన ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తుందని, కర్ణాటక రాష్ట్రంలోని దేవ దుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్సు సాధించామని, త్వరలో అన్వేషణ పనులు ప్రారంభిస్తామన్నారు. సింగరేణి సంస్థలోని ఓపెన్ కాస్ట్ గనుల్లో గల రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీయడానికి కూడా సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగానే కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సింగరేణి జియో సైన్స్ లాబొరేటరీని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఇటీవలే ప్రారంభించారని, దీనివల్ల కీలక ఖనిజ రంగంలో అన్వేషణకు ఇది ఎంతో దోహదపడుతుందని వివరించారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రయోజనాలు అత్యంత ముఖ్యమైనవి. ఇందులో భాగంగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అధిక బొగ్గును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ఉత్పత్తి అవుతున్న బొగ్గును కూడా ఎస్టీపీపీకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇది సింగరేణి చరిత్రలో ఒక గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు.సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు అత్యాధునిక సాంకేతికతను అమలు పరుస్తామన్నారు. అలాగే తక్కువ ఖర్చుతో నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ నిలబడాలంటే రక్షణతో పనిచేస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తి ఖర్చు తగ్గుతుందని, ఇందుకోసం ఖర్చు నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అత్యాధునిక మైనింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి సాధించే వీలు కలుగుతుందన్నారు. సింగరేణిలో భారీ యంత్రాలను, మానవ వనరులు కూడా పూర్తి పనిగంటలు వినియోగించినప్పుడే సంస్థకు మనుగడ ఉంటుందన్నారు. అదే సమయంలో డైవర్సిఫికేషన్‌లో గల అవకాశాలను అందిపుచ్చుకోవాలని, నవీన మైనింగ్ విధానాలను పాటించాలని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమానికి సింగరేణి సంస్థ కట్టుబడి ఉందని, ఇప్పటికే వైద్య సేవలను మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకున్నామని, రామగుండం ఏరియా ఆసుపత్రిలో అత్యవసర గుండె జబ్బుల సేవ కోసం క్యాథ్ ల్యాబ్ ను ఏర్పాటు చేశామని వివరించారు. సింగరేణి మరింత పటిష్టమైన జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా రూపుదిద్దేందుకు ప్రతీ ఒక్కరు సమష్టితత్వంతో పనిచేయాలన్నారు. అంతకుముందు సెంట్రల్ ఫంక్షన్ ప్రాంగణానికి చేరుకున్న సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతికి సంస్థ డైరెక్టర్లు, కార్మిక సంఘాల నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత ఎస్ అండ్ పి.సి, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, వివిధ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు నిర్వహించిన కవాతులో గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్య నారాయణ, డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, , డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు వి.సీతారామయ్య, త్యాగరాజన్, పెద్ది నర్సింహులు, వివిధ విభాగాల జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుంచి ఎంపికైన ఉత్తమ కార్మికులను, అధికారులను సంస్థ సీఎండీ తో పాటు అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి.

# సింగరేణి ప్రధాన కార్యాలయము నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి ,ఆగస్టు 15 (భద్రాద్రిన్యూస్ ):** సింగరేణి ప్రధాన కార్యాలయం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ డైరక్టర్(ఈఠఎం) ఎం.తిరుమల రావు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్‌ఠపిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రాజెక్ట్ ప్లానింగ్ కార్యాలయము నందు డైరక్టర్ (పిఠపి) కె.వేంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్ మరియు సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఎగరవేశారు. ఈ సంధర్భం గా డైరక్టర్(ఈఠఎం) ఎం.తిరుమల రావు సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు పాత్రికేయ మిత్రులందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 2025-26 విధ్యా సంవత్సరం లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన సింగరేణి పాటశాల విధ్యార్థినీ విధ్యార్థులకు, ఉత్తమ స్కౌట్ రెంజర్లకు బహుమతులను అందజేశారు. సింగరేణి సంస్థ ద్వారా అందజేసే మెరిట్ స్కాలర్ షిప్ అందుకుని ప్రతిష్టాత్మక ఎన్‌ఐటీ వరంగల్‌లో కెమికల్ ఇంజనీరింగ్ చదివి, ఆ తర్వాత గేట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించి, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎం.టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) పూర్తి చేసి ప్రస్తుతం బెంగళూరు ఐఐఎం లో పీహెచ్‌డీ చేస్తున్న సింగరేణి ఉద్యోగి కుమారుడైన కంచర్ల ప్రణవ్ కు బహుమతిని ప్రధానం చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్‌ఆర్ ఠ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరక్టర్(ఈ&ఎం) ఎం.తిరుమల రావు తో పాటు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిఠపి) కె.వేంకటేశ్వర్లు, సింగరేణి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, , గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, , వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్‌ఠపిసి సిబ్బంధి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## కాచన పల్లి స్పోర్ట్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పిడికి ఉత్తమ అవార్డుల ప్రధానం.





**గుండాల ఆగస్టు 15 భద్రాద్రి న్యూస్ :** మండలంలోని కాచనపల్లి స్పోర్ట్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కె. వెంకటేశ్వర్లు పాఠశాలకు అందించిన సేవలను మెచ్చుకొని బెస్ట్ పీజీ హెడ్మాస్టర్ గా మరియు అదే పాఠశాలలో పీడీ గా విధులు నిర్వహిస్తూన్న పెనక శిరోమణి పాఠశాల విద్యార్థులను గత సంవత్సరంలో 28 మంది ఈ సంవత్సరంలో 25 మంది విద్యార్థులను నేషనల్ స్థాయిలో వివిధ క్రీడలలో ఆడించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందున ఉత్తమ పిడి అవార్డును పాఠశాల విద్యార్థిని అవంతిక జాతీయ స్థాయి ఆర్చరీ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనపర్చినందున బ్రాంచ్ మెడల్ ను ఐటిడిఏ పిఓ రాహుల్ చేతుల మీదుగా వీరికి ఉత్తమ అవార్డుల ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, పిడికి,విద్యార్థినికి అవార్డులు రావడంతో పాఠశాలలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, (భద్రాద్రి న్యూస్) ఆగస్టు, 15 :** అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) విజయ్ సింహ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలు స్మరణీయమని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత నిరంతర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

?ఈ వేడుకల్లో పోలీస్ స్టేషన్ సిబ్బంది, మీడియా మిత్రులు పలువురు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేశవాపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**చర్ల, ఆగస్టు 15: భద్రాద్రి న్యూస్ :** చర్ల మండలంలోని కేశవాపురం గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాపుల శారద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాపుల శారద మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధితో పాటు పరిశుభ్రత, విద్య, సామాజిక బాధ్యతల పట్ల ప్రతి పౌరుడు చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించుకుని, విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్యాం కుమార్, సీనియర్ నాయకులు నాగరాజు, కోటేశ్వరరావు, రాధ, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ యువత, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. జాతీయ పతాకానికి వందనం చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## వైరా గాంధీ చౌక్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన వనమా విశ్వేశ్వరరావు

### - ఆగస్టు 15, 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైరా గాంధీ చౌక్ లో ఘనంగా నిర్వహించారు



**వైరా, ఆగస్టు 15, (భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ పట్టణ గాంధీ చౌక్ లో శనివారం ఆగస్టు 15, 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షులు విశ్వేశ్వరరావు స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేసి వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, గుర్తుచేసి ఎందరో అమరుల త్యాగఫలం వలన ఆగస్టు 15 అర్ధరాత్రి 12 గంటలకు స్వాతంత్రం వచ్చింది అని, ప్రతి ఒక్కరు కూడా అమరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించి ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైరా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో, పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో, ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైరా వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వాసవి వనిత క్లబ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. వైరా పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## జోయాలుకాస్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు.



**ఖమ్మం , ఆగస్టు 15(భద్రాద్రి న్యూస్):** స్థానిక వైరా రోడ్డు లోని జోయాలుకాస్ బంగారు ఆభరణాల షోరూంలో శనివారం 80 వ పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ ఎం అరుణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోయాలుకాస్ అసిస్టెంట్ మేనేజర్ రంజిత్ , రత్న విశాల్, మాజీ సైనికుల జిల్లా ప్రతినిధి హనుమంతరావు, డిగ్రీ కళాశాల లెక్చరర్ వడిగ రాజ్ కుమార్, జోయాలుకాస్ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### – ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి





**కోదాడ, ఆగస్టు 15(భద్రాద్రి న్యూస్):** కోదాడ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో తాసిల్దార్ సంతోష్ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బంది, స్థానికులతో కలిసి మువ్వన్నెల జెండాకు ఘనంగా వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**ప్రజలకు జవాబుదారీగా సేవలు అందించాలి: ఎమ్మెల్యే**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మరియు రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలంగా లభించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ, దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సామాన్య ప్రజలకు జవాబుదారీతనంతో, పారదర్శకంగా సేవలను అందించడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది అంతా అంకితభావంతో పనిచేసి, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ రెవెన్యూ అధికారులు, వివిధ విభాగాల కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

**ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు:**

ఈ వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉత్తమ ఉద్యోగి అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో జూనియర్ అసిస్టెంట్ పి. అరవింద్, డిప్యూటీ తహసీల్దార్ సిహెచ్. శైలజ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. రాజేష్, జీపీఓ టి. నాగేశ్వరరావు, అనంతగిరి తహసీల్దార్ కార్యాలయం నుండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ పొలంపల్లి వెంకటనగేష్, సర్వేయర్ నాగార్జున అందుకున్నారు.

## పాలడుగులో ఘనంగా ఆగస్టు15వ, 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆగస్టు15, సందర్భంగా జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ గద్దలనరసింహారావు
- పాలడుగు హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు వై. ఎమ్మాన్యుయేల్
- ప్రిప్రైమరీ హై స్కూల్ లో స్వాతంత్ర దినోత సందర్భంగా జండా ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు కారు మంచి దయాకర్








**వైరా ఆగస్టు 15, (భద్రాద్రి న్యూస్) :** వైరల్ నియోజకవర్గ మండల పాలడుగు గ్రామంలో శనివారం ఆగస్టు 15, 80వ స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటిగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలడుగు గ్రామ సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆగస్టు 15 అర్ధరాత్రి 12 గంటలకు స్వాతంత్రం వచ్చిందని ఎందరో అమరుల త్యాగం వలన ఈ రోజు మనం ఆ స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నామని, ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని, ఎంతోకొంత సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలడుగు ప్రాథమిక ఉన్నత పాఠశా ప్రధానోపాధ్యాయులు వై ఇమ్మానుయేల్ జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఆగస్టు 15 అర్ధరాత్రి 12 గంటలకు వచ్చిందని ఎందరో అమరుల త్యాగ ఫలితమే నేడు మన అనుభవిస్తున్న దేశమని, ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, నేడు శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నేడు పోటీ ప్రపంచంలో ముందుకు దోచుకొని పోవాలని, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించాలని, త్రిబుల్ ఐటీ, బాసర లాంటి ఉన్నతమైన విద్యాభ్యాసాలలో సీటు సాధించాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అవరోధించే విధంగా చదువుల్లో చురుకుగా రాణించాలని, మనం పుట్టినందుకు దేశం కోసం ఎంతో కొంత త్యాగం చేయాలని సూచించారు. అనంతరం గత సంవత్సర పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు కేశగాని దుర్గాప్రసాద్ కరుణ, జ్ఞాపకార్థకంగా శ్రీమతి కేశగాని కృష్ణవేణి చేతుల మీదుగా నగదును విద్యార్థులకు బహుమతిగా అందించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారుమంచి దయాకర్ జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి నేటి పిల్లలే రేపటి భావి పౌరులని, ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు బాల్యం నుంచే సేవా గుణాలను అలవర్చుకోవాలని, చదువుల్లో, ఆట పాటల్లో చురుకుగా పాల్గొని తల్లిదండ్రులకు, గురువులకు, సమాజంలో మీకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని తెచ్చుకొని ముందుకు వెళ్లాలని, భారతదేశ స్వాతంత్రం ఆగస్టు 15 అర్ధరాత్రి 12 గంటలకు వచ్చిందని దీనిని గమనంలో పెట్టుకొని ప్రతి ఒక్కరు దేశం కోసం ఎంతో కొంత త్యాగం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలడు గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి వేముల కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ పొట్టపల్లి శ్రీనివాసరావు, పాలడుగు గ్రామ పెద్ద మోదుగు జానయ్య, కాంగ్రెస్ నాయకులు శీలం సుధాకర్, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వి. సురేష్ బాబు, జె. రవి, డీ. లకు, ఏ. శిరీష, సునంద, ఇర్ఫా ద్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కారుమంచి దయాకర్, సీనియర్ ఉపాధ్యాయులు గుండ్ర రమేష్, పాపినేని శ్రీదేవి, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ సలీం, అనూష, ఆయా యాకూబ్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రాథమిక ఉన్నత పాఠశాల సిబ్బంది, ప్రాథమిక పాఠశాల సిబ్బంది.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి - ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### – వైరాలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**వైరా, ఆగస్టు 15, (భద్రాద్రి న్యూస్ ) :** వైరా నియోజకవర్గ, పట్టణ మున్సిపాలటి కార్యాలయంలో శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను రాందాస్ నాయక ఆవిష్కరించి స్వాతంత్ర ఫలాలను గురించి, అమరవీరుల శాఖలను గుర్తు చేస్తూ అందరికీ వివరించి జండా గౌరవ వందనం సమర్పించి ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా త్యాగం చేసి సాధించిన స్వేచ్ఛను ప్రతి ఒక్కరం వివరించవలసిన బాధ్యత ఉందన్నారు, మహాత్మా గాంధీ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, లాంటి ఎందరో అమరుల త్యాగఫలమే నేడు మన అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు అని, దేశభక్తి కోసం తమ వంతుగా ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన బాధ్యత ఉన్నదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ ప్రముఖులు, నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వైరాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వైరా, ఆగస్టు 15, (భద్రాద్రి న్యూస్) :** సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజల హక్కులను, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడంతో పాటు పేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తిరన్న, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, మాడపాటి వెంకటేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, కొంగర నాగేశ్వరరావు, శీలం వెంకటనారాయణరెడ్డి తదితరులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఖానాపురం పురం ప్రాథమిక పాఠశాలలో ఆగస్టు 15, 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### - ఐ టి సి - ఎమ్మెస్ కే సహకారంతో ఆదర్శ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు

### - స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఉద్దేశించి మాట్లాడిన ఖానాపురం సర్పంచ్ భూక్య బాలాజీ



**వైరా, ఆగస్టు 15, (భద్రాద్రి న్యూస్ ) :** వైరా నియోజకవర్గ మండల ఖానాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల యందు ఆగస్టు 15, 80వ స్వాతంత్ర వేడుకలు శనివారం ఐ టి సి- ఎం ఎస్ .కె సహకారంతో ఆదర్శ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఖానాపురం గ్రామ సర్పంచ్ బాలాజీ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రానికి ముందు 200 సంవత్సరాలు బ్రిటీష్ దొరలు పరిపాలించారని, తరువాత నైజాం పాలన లో నలిగిపోయామని, ఎందరో అమరుల త్యాగాల వలన ఈరోజు స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తున్నామని, అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకొని, విద్యార్థులు దేశ భవిష్యత్తు కోసం పాటుపడాలని, అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా, చదువుల్లో చురుకుగా రాణించాలని, తల్లిదండ్రులకు, గురువులకు, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శీలం విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల తాను ఉపాధ్యాయులు కిలారి శ్రీనివాసరావు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, ఆదర్శ స్వచ్ఛమైన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఉయ్యూరు రామకృష్ణ, ఆర్గనైజర్ తోట కేశవరావు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు ఈ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.

## సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు జన్మదిన వేడుకలు ఘనంగా



**కారేపల్లి, ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్ రాములు):** ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, ఉప సర్పంచ్, గ్రామ ప్రముఖులు పాల్గొని సర్పంచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వార్డు సభ్యులు డి. రమేష్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, హనుమ, సురేష్, అంకిత, అరుణ, ప్రమీల తదితరుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుగులోత్ వరలక్ష్మి రాజు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్‌లోనూ గ్రామ ప్రజలకు మరింత సేవలందించాలని వారు ఆకాంక్షించారు. వేడుకల్లో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన ఇక ప్రతి సోమవారం మండల పరిషత్‌లో "ప్రజావాణి"

**- ప్రజల సమస్యల పరిష్కార మార్గం చూపేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది**

**- ప్రజావాణిలో తమ సమస్యలు వెంటనే ఆ శాఖల అధికారులతో పరిష్కరించుకోవాలి**

**- మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ధరావత్ సోమలాల్**

**కామేపల్లి,ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్):** గ్రామీణ ప్రాంత ప్రజల సుదీర్ఘకాల సమస్యలకు స్థానికంగానే తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ప్రజలు తమ ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం కోసం మండల కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పించేందుకు గాను,ఇకపై ప్రతి సోమవారం కామేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ధరావత్ సోమలాల్ అధికారులు వెల్లడించారు.

?ప్రజా ఫిర్యాదుల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచి, పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎం.ఎస్. నంబర్ 04 (ప్లానింగ్ డిపార్ట్‌మెంట్) ద్వారా ఈ ఉత్తర్వులను జారీ చేసింది.

**అధికారులు కదలాల్సిందే.. అర్జీలు తీరాల్సిందే!**

ఈ ప్రజావాణి కార్యక్రమానికి కామేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో ధారావత్ సోమ లాల్ స్వయంగా నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల (రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, విద్యుత్ మొదలైన) అధికారులు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో హాజరవుతారు. ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి,ఆయా సమస్యలపై తక్షణమే సమీక్ష జరిపి వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

ప్రజలు గమనించాల్సిన వివరాలు:

కార్యక్రమ రోజు: ప్రతి సోమవారం

సమయం: ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు

వేదిక: మండల పరిషత్ కార్యాలయం, కామేపల్లి

మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, మహిళలు తమ గ్రామాల్లోని మౌలిక వసతులు,వ్యక్తిగత సమస్యలు ఇతర పరిపాలనా సంబంధిత అర్జీలతో ప్రజావాణికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , ఎంపీడీవో కోరారు.



# కామేపల్లి మండల వ్యాప్తంగా రెపరెపలాడిన జాతీయ జెండా



## - ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కామేపల్లి,ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్):-** ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజక వర్గం పరిధిలోని కామేపల్లి మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, శోభాయమానంగా జరిగాయి. హర్ ఘర్ తిరంగా' ఉత్సాహంతో మండలంలోని ప్రతి గ్రామం,పురో వీధి లో దేశభక్తి చాటుకొని



నినాదాలతో ప్రతిధ్వనించింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మువ్వన్నెల పతాకానికి సగర్వంగా జాతీయ గీతాన్ని ఆలపించి వందనం సమర్పించారు.

అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ధరావత్ సోమలాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం స్వీకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారులు, ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది సమక్షంలో జెండాను ఎగురవేసారు. ఐసిడిఎస్ కామేపల్లి ప్రాజెక్టు పిఓ కే ఉమా జాతీయ పతాకం ఎగురవేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... అనేకమంది మహనీయులు, అహింసా మార్గంలో పోరాటం చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, మండల నాయకుల సందడి చేశారు

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు సగర్వంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,గ్రామ ముఖ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల వీధుల్లో జాతీయ జెండాలతో ప్రదర్శనలు నిర్వహించారు. అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

?పాఠశాలల్లో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

?మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు కోలాహలంగా జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు (రూపాకల్పనలు) సభానంతరాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కవాతు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

?స్వీట్ల పంపిణీ చేశారు మహనీయుల స్మరణ

?జెండా వందనం అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు, ముఖ్యంగా చిన్న పిల్లలకు,పాఠశాల విద్యార్థులకు పెద్ద ఎత్తున మిఠాయిలు పంపిణీ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను వక్తలు కొనియాడారు.వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. అలాగే సిపిఎం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు వివిధ కుల సంఘాల నాయకులు తమ తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో జెండాలు ఎగురవేశారు

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ వేడుకలను అత్యంత వైభోగం విజయవంతం చేశారు.మండల మంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. ఒకరికొకరు కలుసుకొని ఆత్మ అభిమానంగా ఆగస్టు 15 శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# బ్రాహ్మణపల్లి పాఠశాలల అభివృద్ధికి రూ.1.05 లక్షల విరాళం



**బోనకల్:** మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు పారుపల్లి సత్యనారాయణ, మందడపు వైకుంఠం తమ తల్లి భాగ్యమ్మ జ్ఞాపకార్థం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికి రూ. 1.05 లక్షల విరాళాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఈది కనకతార హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ ఏలూరు రమేష్, పంచాయతీ కార్యదర్శి తాళ్లూరి భార్గవి, గ్రామ పెద్దలు పారుపల్లి రాఘవులు, గంగసాని రాఘవరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏడజర్లపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ అట్టం మమత..**

**- విద్యార్థి ప్రతిభకు రూ.500 ప్రోత్సాహకం**



**వాజేడు, ఆగస్టు 15:**
**భద్రాద్రి న్యూస్** : ఏడుజర్లపల్లి గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అట్టం మమత జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను నేటి తరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సర్పంచ్ అట్టం మమత సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముత్తారం పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి జాడి నవదీప్‌ను సర్పంచ్ అట్టం మమత అభినందించారు. విద్యార్థి ప్రతిభను ప్రోత్సహిస్తూ రూ.500 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. విద్యార్థుల్లో పోటీతత్వం, చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ. నరిన్ కుమార్. మాజీ ఎంపిటిసి మంచెర్ల నరసింహారావు. నాంపల్లి సత్తిబాబు. అంగన్వాడి టీచర్ కృష్ణవేణి. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వాసం అది రావు. పంచాయతీ సిబ్బంది ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం

**- కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడియా ఈరయ్య నాయక్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ తండాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**సింగరేణి, ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్ రాములు ):** భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని 1వ వార్డు వేదికగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడియా ఈరయ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు.ఈ సందర్భంగా లావుడియా ఈరయ్య నాయక్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులతో పాటు వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. వారి పోరాటాలు, బలిదానాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలంతా తమ బాధ్యతలను నిర్వర్తించాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధితో పాటు యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో సేవాభావాన్ని పెంపొందించుకుని సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బానోత్ రాందాస్ నాయక్, మాజీ సర్పంచ్ గుగులోత్ భగవాన్ దాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజేష్ నాయక్, మాజీ 10వ వార్డు సభ్యుడు గుగులోత్ రవి నాయక్, జర్నలిస్టు ధరావత్ కళ్యాణ్, సీనియర్ నాయకులు బన్సీలాల్, హీరాలాల్, గాంధీ, యువజన కాంగ్రెస్ నాయకులు నాగేష్, రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# టేకులగూడెంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి: సర్పంచ్ గుమ్మడి సందీప్**

**- 40 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**





**టేకులగూడెం, ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్ రాములు ):** టేకులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుమ్మడి సందీప్ మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర తిలక్, మంగళ్ పాండే, చంద్రశేఖర్ ఆజాద్ తదితర మహనీయులతో పాటు వేలాది మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తయినప్పటికీ దేశంలో విద్య, వైద్యం, రహదారులు, మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందని గ్రామాలు ఇంకా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు సర్పంచ్ గుమ్మడి సందీప్ స్వయంగా పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, షార్ప్‌నర్లు తదితర విద్యా సామగ్రితో కూడిన కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు దేశానికి, సమాజానికి ఉపయోగపడేలా మానవీయ విలువలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్‌రావు, పంచాయతీ కార్యదర్శి చాపల కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాదె అనూష, ఉపాధ్యాయుడు రాంబాబు, వార్డు సభ్యులు దోమల సీత, కోడెం రమణ, జోగా రవి, పంచాయతీ సిబ్బంది జోగ నాగేశ్వరరావు, రమేష్ తదితరులతో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గాదెపాడులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం: సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్**



**సింగరేణి, ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్ రాములు ):** గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, సింగరేణి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలు, బలిదానాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పౌరుడు దేశాభ్యున్నతికి, గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, భవిష్యత్తులో దేశానికి సేవ చేసే పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. గాదెపాడు గ్రామ అభివృద్ధికి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు సమష్టిగా సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన చర్లపల్లి రైతు వేదికలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ విస్తరణ అధికారి బానోత్ మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీయూపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉపేందర్, విద్యా కమిటీ చైర్మన్ పండగ సైలజ, గ్రామ సంస్థల ప్రతినిధులు సంపత్ కుమార్, గిరిబాబు, వార్డు సభ్యులు కల్తీ నాగేశ్వరరావు, భూక్య వీరమ్మ, భూక్య ధనలక్ష్మి, మానకొండ జానకమ్మ, పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రజలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకం సాక్షిగా.. దేశభక్తి చాటిన సర్పంచ్ బానోత్ హీరాలాల్

**- భాగ్యనగర్ తండా పంచాయతీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**సింగరేణి, ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్ రాములు ):** భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని గుర్తుచేశారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమవంతు కృషి చేయాలని సర్పంచ్ బానోత్ హీరాలాల్ పిలుపునిచ్చారు.త్రివర్ణ పతాకాలతో ముస్తాబైన పంచాయతీ కార్యాలయ ఆవరణలో చిన్నారులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. గ్రామాభివృద్ధికి ప్రజలంతా సహకరిస్తూ సమష్టిగా ముందుకు సాగాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొక్కలతండాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### – జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ హనుమంతరావు



**కారేపల్లి, ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్ రాములు ):** సింగరేణి మండలం భజ్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని బొక్కలతండా గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ హనుమంతరావు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం ప్రాధాన్యత, దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు మంగీలాల్, అంగన్‌వాడీ టీచర్ రజని, ఆశా కార్యకర్త నాగమ్మ, నాయకులు చిట్టిబాబు, చందర్, అంకుష్, వినోద్, గనియా తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి

**- ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయానికి మార్పు**

**- ప్రతి సోమవారం నిర్వహణ.. అధికారుల హాజరు తప్పనిసరి: ఎంపీడీవో బానోతు పద్మ**

**సింగరేణి, ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్ రాములు):** ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఇకపై ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఇప్పటివరకు ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయానికి మార్చినట్లు సింగరేణి మండల ఎంపీడీవో బానోతు పద్మ తెలిపారు. ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలు, వినతులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.

**అధికారుల హాజరు తప్పనిసరి :** ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని ఎంపీడీవో బానోతు పద్మ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేసిన వెంటనే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖల సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజావాణి వేదికగా సంబంధిత అధికారులను ఒకేచోట అందుబాటులో ఉంచడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత సులభతరం చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో స్పందించాలని, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు



మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో బానోతు పద్మ కోరారు.

# పింజారమడుగు జి పి ఓ వి. కోటేశ్వరరావుకు జిల్లా స్థాయి.ఉత్తమ ఉద్యోగి అవార్డు పురస్కారం

### - తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ ల చేతుల మీదగా ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రధానం



**?కామేపల్లి,ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తూ, రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలు అందించిన కామేపల్లి మండలం పింజారమడుగు గ్రామ పాలనా అధికారి.వి కోటేశ్వరరావుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ?శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వైభవంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు.జిల్లా కలెక్టర్ , టీ.ఎస్ దివాకరల చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ?ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రెవెన్యూ పరిపాలనలో పింజారమడుగు గ్రామ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ, రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడం విద్యార్థినీ విద్యార్థులు వారికి సకాలంలో సర్టిఫికెట్ల అందజేయడం తన చురుకైన పాత్రను పోషించారని మరిన్ని ప్రజలకు సంక్షేమ పథకాల గురించి మరిన్ని సమస్యలను పరిష్కరించడంలో ముందు భాగంలో ఉండి సాగాలని కోటేశ్వరరావు చూపిన.క్రమశిక్షణ అంకితభావం అభినందనీయమన్నారు.విధుల పట్ల ఆయన కనబరిచిన నిబద్ధతకు గుర్తింపుగానే ఈ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. ?జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన కోటేశ్వరరావును కామేపల్లి మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పింజారమడుగు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు అందిస్తానని అంకితభావంతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల సలహాల మేరకు ప్రజలతో కలిసిమెలిసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపి కృషి చేస్తానని కోటేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### నగరం అభివృద్ధికి శాంతిభద్రతలే మూలస్తంభం

### సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

**శేరిలింగంపల్లి ,ఆగస్టు 15,:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి, రాష్ట్ర గీతాలాపనలో చేశారు. ఈ సందర్భంగా సీపీ రమేష్ మాట్లాడుతూ భారతదేశం బలమైన ప్రజాస్వామ్య, రాజ్యాంగ పునాదులపై 80 ఏళ్లుగా స్థిరమైన ప్రగతి సాధించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆర్థిక సాంకేతిక మార్పులను సమర్థంగా ఎదుర్కొంటూ భారత్ స్వయం సమృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. 2047 నాటికి భారత్‌ను వికసిత (అభివృద్ధి చెందిన) దేశంగా నిలబెట్టే లక్ష్యంలో పోలీస్ శాఖ తనవంతు రక్షణ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తుందని స్పష్టం చేశారు. శాంతిభద్రతలు పెట్టుబడుల ప్రగతినగరంలో పరిశ్రమలు, ఐటీ రంగం, నూతన పెట్టుబడులు వేగంగా వృద్ధి చెందడానికి సురక్షితమైన వాతావరణమే ప్రధాన కారణమని సీపీ తెలిపారు. ప్రజలకేంద్రిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ సైబరాబాద్‌ను సురక్షిత ప్రాంతంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పారు.

**ఉత్తమ సేవా పతకాల ప్రదానం**

విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన నలుగురు సిబ్బందికి 'ఉత్తమ సేవా పతకాలు' మరో 15 మందికి 'సేవా పతకాలను' సీపీ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది పిల్లలకు బహుమతులు పంపిణీ చేసి, వారితో సరదాగా ముచ్చటించి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ



సన్‌ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు పలువురు ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముచ్చర్ల శివారులో పేకాట స్థావరంపై దాడి

### - ఆరుగురు అరెస్ట్

### - రూ.53,650 నగదు ఐదు సెల్ ఫోన్స్ ఒక కారును స్వాధీనం చేశాము



**కామేపల్లి,ఆగస్టు15 (భద్రాద్రి న్యూస్):** విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక కామేపల్లి పోలీసులు టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన దాడిలో ముచ్చర్ల గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను శనివారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. ?పోలీసుల వివరాల ప్రకారం...ముచ్చర్ల గ్రామ సమీపంలో కొందరు పేకాట ఆడుతున్నట్లు అందిన ఖచ్చితమైన సమాచారంతో టాస్క్ ఫోర్స్ కామేపల్లి పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని మెరుపు దాడి చేశారు.ఈ దాడిలో ఖమ్మం పట్టణానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పట్టుబడగా,వారి వద్ద నుండి రూ. 53,650 నగదు,5 సెల్ ఫోన్లు.ఒక కారును పోలీసులు సీజ్ చేశారు. ?దాడి సమయంలో మరో 8 మంది వ్యక్తులు అక్కడ నుండి పరారయ్యారని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలంలో ఉన్న వారితో పాటు పరారైన వారందరిపైనా కేసు నమోదు చేసినట్లు కామేపల్లి పోలీసులు వెల్లడించారు. పారిపోయిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశామని అధికారులు స్పష్టం చేశారు.

# పాతలింగాల ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ నిలిపివేత

### – *కొత్త లింగాల విద్యుత్ శాఖ ఏఈ ఎన్ శ్రీనివాసులు*



**కామేపల్లి,ఆగస్టు 15 (భద్రాద్రి న్యూస్):** కామేపల్లి మండల పరిధిలోని పాత లింగాల ఫీడర్ విద్యుత్ లైన్ నందు మర్మత్తులు చేయుటకు చెట్ల కొమ్మల తొలగింపు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొత్త లింగాల విద్యుత్ శాఖ ఏఈ ఎన్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పాతలింగాల, కొత్తలింగాల గ్రామాలలోని వ్యవసాయ కనెక్షన్లకు,అలాగే నెమలిపురి, నెమలిపురి తండ, పింజరమడుగు గ్రామాల్లోని గృహ, వ్యవసాయ రైతులు వినియోగదారులు ప్రజలు విద్యుత్ సరఫరా నిలిపియటం జరుగుతుందని విద్యుత్ శాఖ వారిని అందరూ సహకరించవలసిందిగా ఆయన పేర్కొన్నారు. ఈ అంతరాయానికి చింతిస్తూ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి

# కాటేదాన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాటేదాన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,ఆగస్టు15:**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లోని పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కాలనీల ప్రజలకు,విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను అర్పించారని,వారి త్యాగాలు,దేశ ప్రజల సంఘటిత పోరాట ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు.మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశలు,ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దేశంలో కుల,మత,ప్రాంత భేదాలు లేకుండా ప్రజలందరికీ సమాన హక్కులు,అవకాశాలు కల్పించే అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల ఫలితంగానే ప్రతి పౌరుడు గౌరవంగా జీవించగలుగుతున్నాడన్నారు.భవిష్యత్‌లో ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి అందుకు అనుగుణంగా రాజ్యాంగంలో నిబంధనలు పొందుపరిచారని,అందులోని మూడో అధికరణ ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని పేర్కొన్నారు.పటిష్టమైన రాజ్యాంగం ఉన్నందువల్లే



భారతదేశం సమైక్యంగా,సమగ్రంగా,భిన్నత్వంలో ఏకత్వంతో పురోగమిస్తోందన్నారు.రాజ్యాంగం మనకు హక్కులు కల్పించిందని,రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని అన్నారు.ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు స్వార్థ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని,ఆ కుట్రలను ప్రతి పౌరుడు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.లౌకిక దేశమైన భారతదేశాన్ని మతతత్వ దేశంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.దేశ అభివృద్ధిని పక్కనపెట్టి దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని విమర్శించారు.కుల,మత,ప్రాంత భేదాలను పక్కనపెట్టి ప్రజలంతా కలిసి జీవిస్తున్న దేశంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి వ్యవస్థను నాశనం చేయవద్దని పాలకవర్గాలు,రాజకీయ పార్టీలను వెంకటేష్ కోరారు.